క్లుప్తంగా

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేత



విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న డాక్టర్ ఆనంద్

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని కొండ్రపోల్ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు శుక్రవారం బంజారా మహిళ ఎన్‌జీఓ డాక్టర్ ఆనంద్ పరిమళ పలకలు, నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు అక్షరభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఈసీ గోపాల్, సుజాత, గోవింద్ పాల్గొన్నారు.

నేడు బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని నందిపాడులో గల బృందావన గార్డెన్‌లో బీజేపీ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తలు, సీనియర్ నాయకులు, వివిధ క్షేత్రస్థాయి నాయకులతో శనివారం సమావేశం నిర్వహించనున్నట్లు బీజేపీ మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ భాణావత్ రతన్‌సింగ్‌నాయక్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ సీనియర్ నేత, పార్లమెంటు క్లస్టర్ ఇన్‌చార్జ్ వీరేల్లి చంద్రశేఖర్ హాజరవుతారని తెలిపారు.

నందికొండలో కార్డెన్ సెర్చ్

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ 9వ వార్డులో విజయపురిటౌన్ పోలీసులు గురువారం రాత్రి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సాగర్ సీఐ బీసన్నతో పాటు పెద్దవూర ఎస్‌ఐ పచ్చిపాల పరమేశ్, తిరుమలగిరి(సాగర్) ఎస్‌ఐ పెదపంగ బాబు, విజయపురిటౌన్ ఎస్‌ఐ సురేష్‌లు మూడు గంటలపాటు తనిఖీలు చేశారు. పత్రాలు లేని 38 ద్విచక్రవాహనాలు, 4 ఆటోలను గుర్తించారు. తనిఖీలలో మూడు పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుడు చెన్నకేశవులుకు నివాళి

నిడమనూరు : పోలీస్ అమరవీరుడు ఉన్నం చెన్నకేశవులు వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఎస్‌ఐ శోభన్‌బాబు పోలీస్ స్టేషన్‌లో అతడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉన్నం చిన వీరయ్య, తాటి సత్యపాల్, ఉన్నం ఉషాకిరణ్, కల్లు పురుషోత్తంరెడ్డి, ఉన్నం ఈశ్వర్, ఉన్నం సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

అడవిదేవులపల్లి : మండంలోని గ్రామ పంచాయతీల్లో పని చేసే బిల్ కలెక్టర్స్, పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది శుక్రవారం మండల కేంద్రంలో మండల జేఏసీ నూతన కార్యవర్గాన్ని కారోబార్, బిల్ కలెక్టర్స్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేఏసీ కన్వీనర్ ఆర్‌కె నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు గాదె కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల జేఏసీ అధ్యక్షుడిగా కుర్ర నక్రు, ఉపాధ్యక్షుడిగా కలకొండ సుశీల, ప్రధాన కార్యదర్శిగా ధనావత్ కన్వర్‌లాల్, కార్యదర్శిగా దేశోజి యల్లాచారి, సహాయ కార్యదర్శిగా ఎస్‌కె సైదులు, కోశాధికారిగా కలకొండ బంగారమ్మ, సలహాదారులుగా కోల విజయ, వేముల వాసు, వినుకొండ సైదయ్య, కొర్ర పున్నయ్య, న్యాయ సలహాదారులుగా వట్టిపు వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా మధు, సైదయ్య, బాలకృష్ణ, అంజమ్మలను ఎన్నుకున్నారు.

పాఠశాలకు విరాళం



విరాళం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

గుర్రంపోడు: పూర్వ విద్యార్థులు తాము చదివిన పాఠశాలకు సహాయం అందించడం అభినందనీయమని పిట్టలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం భాగం హిమజ అన్నారు. 2000–2001 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు శుక్రవారం తమ వంతుసాయంగా పాఠశాలకు రూ.10వేల విరాళం అందించారు. ఆ నగదును అప్పటి హెచ్‌ఎం, రిటైర్డు ఎంఈఓ గోపిడి భిక్షంరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మారపాక అంబేద్కర్, ఎండీ అస్లాంబాబా, బొడ్డు వెంకన్న, ఎం. చిరంజీవి, బి. వెంకటేశ్వర్లు, బి.రమేష్ , జెల్లా భిక్షం, పి. వెంకటేష్, అక్బర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కృషి చేయాలి

దేవరకొండ : దేవరకొండ మండల అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్ అన్నారు. శుక్రవారం దేవరకొండ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా గ్రామపంచాయతీల్లో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేవిధంగా ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో ఎంపీడీఓ శర్మ, ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో పట్టణాలు



మిర్యాలగూడ : మాట్లాడుతున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



హాలియా : మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్యను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

మిర్యాలగూడ : రాష్ట్రంలోని పట్టణాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఏఆర్‌సీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన పట్టణ ప్రగతి దినోత్సవంలో ఆయన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి గుత్తా పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలోని పట్టణాలు అభివృద్ధికి నోచుకోలేదని.. తెలంగాణ వచ్చాక ఏర్పడిన బీఆర్‌ఎస్ తొమ్మిదేండ్ల పాలనలో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సారథ్యంలో పట్టణాలు అభివృద్ధి చెందాయన్నారు. రాష్ట్రంలో 67 కొత్త మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి వాటికి నిధులు కేటాయించి అభివృద్ధి చేశారని చెప్పారు. రాష్ట్రంలో 19 మున్సిపాలిటీలకు దేశంలోనే ఉత్తమ మున్సిపాలిటీలుగా అవార్డులు దక్కాయని పేర్కొన్నారు.

మిర్యాలగూడ రూపురేఖలు మారుస్తా : ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ పట్టణ రూపురేఖలు మార్చేందుకు తాను నిరంతరం కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో పట్టణ రూపురేఖలు మారుస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, కమిషనర్ రవీంద్ర సాగర్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

హాలియా అభివృద్ధిలో పరుగులు

హాలియా : బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో హాలియా మున్సిపాలిటీ అభివృద్ధిలో పరుగులు తీస్తోందని ఉమ్మడి నల్లగొండ ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. తెలంగాణ అవతర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం హాలియా మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో నిర్వహించిన పట్టణ ప్రగతి దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మొదటగా మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య జాతీయ జెండాను ఆవిష్కరించగా, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్సీ కోటిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనుముల, ఇబ్రహీంపేట రెండు గ్రామాలను కలిపి సీఎం కేసీఆర్ ఆశీస్సులతో మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో కొత్తగా హాలియా మున్సిపాలిటీని ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలో దాదాపు రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లను సన్మానించారు. మున్సిపాలిటీ స్వయం సహాయక సంఘాలకు రూ.2,06,50,000 రుణాల చెక్కులను గ్రూపు సభ్యులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి, ఎడమ కాలువ మాజీ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, కమిషనర్ కందిమళ్ల వీరారెడ్డి, ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, హాలియా మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కౌన్సిలర్లు వర్ర వెంకట్‌రెడ్డి, అన్నెపాక శ్రీనివాస్, నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్ నాయక్, మండల కోఆప్షన్ షేక్ మున్నా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ సమీనా సుల్తానా, రావుల లింగయ్య, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు పాల్గొన్నారు.



నాగార్జునసాగర్ : పట్టణ ప్రగతి ఉత్సవాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భగత్

సొంతింటి కల నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దే

నాగార్జునసాగర్ : సాగర్ వాసులకు సొంతింటి కలను నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నందికొండ మున్సిపాలిటీలో తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. రానున్న రోజుల్లో ఆశీర్వదిస్తే జిల్లాలోనే మెరుగైన మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తానని అన్నారు. మెప్మా బ్యాంకు నుంచి పది సంఘాలకు రూ.1.10 కోట్లు అందించారు. అనంతరం కౌన్సిలర్లను, ఉత్తమ సేవలు అందించిన మున్సిపాలిటీ సిబ్బందిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రికార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కర్ణ అనూషశరత్‌రెడ్డి, ఎంపీపీలు బొల్లం జయమ్మ, మంచికంటి వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, నాయకులు సాదం సంపత్, కర్ణ బ్రహ్మారెడ్డి, గజ్జల లింగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మంద రఘువీర్‌బిన్ని, ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్, కౌన్సిలర్లు మంగ్తానాయక్, డేగల శిరీష, రమేష్‌జీ, ఆదాసు నాగరాణి, వెంకటయ్య, కమీషనర్ రవీందర్‌రెడ్డి, భూషరాజుల కృష్ణయ్య, జటావత్ రవి నాయక్, గజ్జెల చెన్నారెడ్డి పాల్గొన్నారు.



దేవరకొండ : స్వయం సహాయక సంఘాలకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పట్టణ ప్రగతి దినోత్సవంలో ఆయన మాట్లాడారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు కేటాయిస్తోందన్నారు. దేవరకొండ మున్సిపాటిలీ మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఖిలా ఆవరణలో రూ.5.20 కోట్లతో పార్కు నిర్మాణ పనులు, రూ.25 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులతో పాటు ఆయా వార్డుల్లో ఓపెన్ జిమ్‌లు, ఇంటింటికీ మిషన్ భగీరథ ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలోని సీసీ రోడ్ల మరమ్మతులకు గాను రూ.50 కోట్లకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, కమిషనర్ వెంకటయ్య, మెప్మా పీడీ కరుణాకర్, కౌన్సిలర్లు భూదేవిసైదులు, తస్కీన్ సుల్తానా, రయిస్, షగుఫనాజ్, శ్రీవాణి, ప్రదీప్, జయప్రకాష్, గోపాలదాసు చెన్నయ్య, గాజుల మురళి ఉన్నారు.

నెల్లికల్లు లిఫ్టుతో తిరుమలగిరి సస్యశ్యామలం



తిరుమలగిరి(నాగార్జునసాగర్) : నెల్లికల్లు లిఫ్టు వద్ద పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భగత్



లింగంపల్లిలో బొడ్రాయి వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : నెల్లికల్లు లిఫ్టుతో తిరుమలగిరి మండలం సస్యశ్యామలం అవుతుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం నెల్లికల్లు ప్రతిపాదిత ప్రాంతం వద్ద లిఫ్టు పంపు హౌజ్ రాఫ్ట్ కాంక్రిట్ వర్క్ నిర్మాణ పనులను ట్రికార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడారు. ఏడాది కాలంలోనే లిఫ్టును ప్రారంభించి ఈ ప్రాంత రైతుల భూములకు సాగునీరు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఆఫ్కాబ్ మాజీ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకుడు సాదం సంపత్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు పిడిగం నాగ య్య, క్వాలిటీ డీఈ ఆంజనేయులు, డీఈ సీతారాములు, నాయకులు గజ్జల లింగారెడ్డి, రవి నాయక్, నరేందర్‌రెడ్డి, శ్రీను, వెంకటయ్య, సైదులు, రాజేష్ నాయక్, శివాజీ, శ్రీకర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

పెద్దవూర : మండలంలోని లింగంపల్లిలో శుక్రవారం నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గజ్జల లింగారెడ్డి, పార్టీ అధ్యక్షుడు రవి నాయక్, నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు నల్లమెట్టి కృష్ణ, రావుల శ్రీనివాస్, శంకర్, రామాంజనేయులు, నాగయ్య, మెండె సైదులు, లక్ష్మణ్, నల్లమెట్టి భాస్కర్, శ్రీనివాస్, శివాజీ, నరేష్, శ్రీను, హనుమంతు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు పీఆర్సీ వర్తింపజేయాలి

దేవరకొండ: గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం దేవరకొండలో జరిగిన పంచాయతీ కార్మికుల సమావేశానికి ఆయన మాట్లాడారు. పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పీఆర్సీ ప్రకారం వేతనాలు రూ.19వేలు చెల్లించాలన్నారు. విధి నిర్వహణలో కార్మికులు చనిపోతే రూ.10లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. అంతే కాకుండా కార్మికులకు హెల్త్ కార్డులు అందజేసి వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. అనంతరం దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో జూలూరి వెంకట్రాములు, అలమోని మల్లయ్య, వీరయ్య, ఎర్ర వెంకటమ్మ, జంగమ్మ, బాలరాజ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మాడుగులపల్లి : ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం పంచాయతీ కార్మికులు శుక్రవారం స్థానిక ఎంపీడీఓ జితేందర్‌రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు చాలీచాలని వేతనాలు ఇస్తుండటంతో కుటుంబాలు గడవటం కష్టంగా మారిందన్నారు. కార్మికులకు నెలకు రూ.26వేల కనీస వేతనం అమలు చేయాలన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి, కార్మికులకు పీఎఫ్, బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం పంచాయతీ కార్మికుల నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా దర్శనం సైదులు, రొండి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా వెంకన్న, నాగరాజు, రవీందర్, కోశాధికారిగా లక్ష్మీనరసింహ, సహాయ కార్యదర్శిగా కొండేటి నర్సయ్య ఎన్నికయ్యారు.



ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పేద విద్యార్థులకు చేయూత

మిర్యాలగూడ టౌన్ : అనాథ పిల్లలతో పాటు పేద, మధ్య తరగతి పిల్లలకు హనీ సేవా సంస్థ అండగా ఉంటుందని ఆ సంస్థ చైర్మన్ ప్రసాద్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాయినిగూడెం గ్రామంలో హనీ సేవా సంస్థ డైరెక్టర్ చిట్యాల సంధ్య ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరూ చేయూతను అందించాలని అన్నారు. కార్యక్రమంలో సేవా సంస్థ వైస్ చైర్మన్ కృపారాణి, జాయిసి ప్రసాద్, ప్రోగ్రాం డైరెక్టర్ రేపూరి జ్యోతి, ఎస్‌కె మోహర్, విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



మునీంఖాన్‌గూడెం పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న ఎంఈఓ తరి రాము

గుర్రంపోడు : మన ఊరు – మన బడితో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్‌కు దీటుగా మారుతున్నాయని మండల విద్యాధికారి తరి రాము అన్నారు. శుక్రవారం ఆయన మునీంఖాన్‌గూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ నెల 20న విద్యా దినోత్సవం సందర్భంగా పాఠశాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. మండలంలో రెండున్నర కోట్లతో 21 పాఠశాలల్లో మన ఊరు–మన బడి పనులు చురుకుగా సాగుతున్నాయని అన్నారు. కాల్వపల్లి, మునీంఖాన్ గూడెం పాఠశాలల్లో నూరుశాతం పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఈఓ వెంట పాఠశాల హెచ్‌ఎం రహెనాకౌసర్, ఉపాధ్యాయురాలు అమృత, సీఆర్పీ కె.రమేష్ పాల్గొన్నారు.

గిరిజన బంధు అమలు చేయాలి

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజనులకు గిరిజన బంధును అమలు చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) జిల్లా అధ్యక్షుడు ధనావత్ సిద్ధునాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం పట్టణంలోని సాగర్ రోడ్డులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం తెలిపి మాట్లాడారు. దళిత బంధు మాదిరిగానే గిరిజన బంధు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు డి.బాలునాయక్, బాలకృష్ణ నాయక్, తరసింగ్‌నాయక్, పవన్‌నాయక్, చంటి నాయక్, రామునాయక్, రాజేందర్‌నాయక్, మల్సూర్‌నాయక్, సురేష్‌నాయక్, కిరణ్‌నాయక్, గణేష్‌నాయక్, రాజేందర్‌నాయక్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ : గిరిజన బంధును అమలు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీనునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం దామరచర్లలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ దళితబంధు తరహాలో గిరిజనులకు గిరిజన బంధు తీసుకొచ్చి అందరిని ఆర్థికంగా అభివృద్ధి చేస్తానని చెప్పి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గిరిజన బంధు అమలు చేయాలని,



మిర్యాలగూడలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

లేకుంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

గిరిజన బంధు ప్రకటించాలి

హాలియా : దశాబ్ది ఉత్సవాల్లో గిరిజన బంధు ప్రకటించి జీఓ తీసుకురావాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం హాలియాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గిరిజన సంఘం నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గిరిజన బంధు అమలు చేస్తామని చెప్పి నెలలు గడుస్తోందన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కార్యదర్శి కోరె రమేష్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు కారంపూడి ధనమ్మ, నేనావత్ అశోక్‌నాయక్, రమావత్ రామునాయక్, చిట్టిబాయ్, సాయి ఉన్నారు.

నేడు గిరిజన ఉత్సవాలు

మిర్యాలగూడ అర్బన్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించబోయే గిరిజన ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎంపీడీఓ జ్యోతి లక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులకు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గిరిజన ఉత్సవాలను పండగ వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఈ నెల 18న మంచినీళ్ల పండగతో పాటు 19న నిర్వహించబోయే హరిత హారం దినోత్సవాన్ని విజయవంతం చేయాలని, ప్రభుత్వ నిర్దేశించిన ప్రకారం మొక్కలను నాటేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

విద్యారంగ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

కొండమల్లేపల్లి : ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, బలోపేతానికి చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. కనీస వసతులు కల్పించకుండా, అర్హత లేని ఉపాధ్యాయులను నియమించి, అధిక ఫీజులు వసూలు చేసే విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యారంగ పరిరక్షణకు, విద్యార్థుల తరఫున ఎస్‌ఎఫ్‌ఐ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు లక్ష్మణ్‌నాయక్, నిఖిల్, అంజి, మధు రాథోడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

అధికారం అడ్డుపెట్టుకుని నియంతృత్వ పాలన



పెద్దవూర : మాట్లాడుతున్న సీఎల్‌పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి



గిరిజన చైతన్యయాత్ర చేస్తున్న జైవీర్ రెడ్డి

పెద్దవూర : సీఎం కేసీఆర్ అధికారం అడ్డంపెట్టుకుని నియంతృత్వ పాలన సాగిస్తున్నాడని మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. తన కుమారుడు కుందూరు జైవీర్‌రెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గంలో చేపడుతున్న గిరిజన చైతన్య యాత్రలో శుక్రవారం మల్లెవానికుంటతండాలో పాల్గొని, కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. గత నలభై ఏళ్లుగా గిరిజనులంతా తనకు అండగా ఉండి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి అంతా తన హయాంలోనే జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ కుటుంబం చేతిలో బందీ అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందూరు రఘువీర్‌రెడ్డి, జైవీర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రమావత్ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, త్రిపురారం జెడ్పీటీసీ భారతీభాయి, భాస్కర్ నాయక్, బైకాని లక్ష్మయ్య, పాండునాయక్, రాజారమేష్, ఉపేందర్‌రెడ్డి, మోహన్‌నాయక్, కోట నాగిరెడ్డి, పగడాల నాగరాజు, సల్ల హన్మంతరెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, కిలారి మురళీయాదవ్, సతీష్‌గౌడ్, రంజాన్, సుధాకర్‌రెడ్డి, సైదిరెడ్డి, అమరేందర్‌రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే గిరిజనులకు రిజర్వేషన్లు

గిరిజనులకు రిజర్వేషన్‌లు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అని మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి చేపట్టిన గిరిజన చైతన్య యాత్రలో శుక్రవారం పూల్యాతండాలో పాల్గొని మాట్లాడారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో అత్యధిక అన్యాయానికి గురైంది గిరిజనులే అని అన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే గిరిజనులకు 12శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని చెప్పి మోసం చేశాడని విమర్శించారు. రైతులకు ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. గిరిజనులు మరోసారి మోసపోకుండా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ ఎంపీపీ రమావత్ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు కాకునూరి నారాయణగౌడ్, సీతారాంనాయక్, రాజారమేష్‌యాదవ్, రిక్కల సుధాకర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, బైకాని లక్ష్మయ్య, నారాయణ, మోహన్‌నాయక్, రంగారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సల్ల హన్మంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గిరిజన చైతన్య యాత్ర

గిరిజనుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి చేపట్టిన గిరిజన చైతన్య యాత్ర శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది. గిరిజనులతో మమేకమై, వారిని పలకరిస్తూ.. సమస్యలను అడిగి తెలుసుకుంటూ గిరిజన చైతన్య యాత్ర మండలంలో సాగింది. మండలంలోని సీమానాయక్‌తండా, మల్లెవానికుంట తండా, పూల్యా తండా, ఊరబావి తండా, బెట్టెలతండా, కుంకుడుచెట్టుతండాలలో యాత్ర సాగింది. పత్తి చేలో గుంటుక కొడుతున్న రైతు వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొద్దిసేపు పత్తి చేనులో గుంటుక తోలాడు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ ఎంపీపీ రమావత్ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, కాకునూరి నారాయణ, మునిలాల్, మోహన్‌నాయక్, పాండునాయక్, రాజారమేష్‌యాదవ్, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యుత్ సరఫరాలో అంతరాయం

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ట్రాన్స్‌కో 400కేవీ టవర్ లైన్ మరమ్మతుల కారణంగా నేటి నుంచి 20వ తేదీ వరకు మండలంలోని రాజవరం సబ్‌స్టేషన్ పరిధిలోని బోయగూడెం, రాజవరం, కొంపల్లి, గర్కనట్‌తండా, కిచ్యతండా, డొక్కలబావితండా, జువ్విచెట్టు, యల్లాపురం, యల్లాపురంతండా, లక్ష్మీపురం, చక్కోలం తండాలకు ఉదయం 7.0 గంటల నుంచి మధ్యాహ్నం 1.0 గంట వరకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ బాలు నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున గృహ, వాణిజ్య, వ్యాపార, వ్యవసాయ, పరిశ్రమల వినియోగదారులు సహకరించాలని కోరారు.

యువత రక్తదానం చేసేందుకు ముందుకురావాలి

కొండమల్లేపల్లి : యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఏఐఎస్‌ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రమావత్ సేవానాయక్ కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో జ్యోతి అనే గర్భిణి బి పాజిటివ్ రక్తం కావాలని వాట్సాప్ సందేశంకు స్పందించిన ఆయన ఈ మేరకు రక్తదానం చేశారు. రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలు నిలబెట్టవచ్చునని పేర్కొన్నారు.

మదర్ డెయిరీ పార్లర్ ప్రారంభం

హాలియా : పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన నార్మల్ మదర్ డెయిరీ పార్లర్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నార్మల్ మదర్ డైయిరీ జిల్లా చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియా పట్టణంలోని సాగర్ రోడ్డులో ఏర్పాటు చేసిన నార్మల్ మదర్ డెయిరీ పార్లర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నార్మల్ మదర్ డెయిరీ ఎండీ కృష్ణ, మేనేజర్ సత్యం, సొసైటీ అధ్యక్షుడు లక్ష్మయ్య, బీఆర్‌ఎస్ తిరుమలగిరి మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీల్లోని అన్ని కులాలకు ఆర్థికసాయం ఇవ్వాలి

మిర్యాలగూడ : ప్రభుత్వం బీసీ కులవృత్తిదారులకు అందించే లక్ష ఆర్థికసాయాన్ని బీసీలోని అన్ని కులాలకు వర్తింపజేయాలని సీపీఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్ కోరారు. శుక్రవారం ఆయన దామరచర్ల మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. బీసీలో 136 కులాలు ఉండగా కేవలం 15 కులాలకే ఆర్థికసాయం ఇస్తుండటం దారుణమన్నారు. ప్రభుత్వానికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే అన్ని కులలకు ప్రోత్సాహక ఆర్థికసాయం అదించాలన్నారు. తహసీల్దార్ కార్యాలయాల్లో సిబ్బంది కొరతతో ధ్రువీకరణ పత్రాల కోసం లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారని, దరఖాస్తు గడువు తేదీని జూలై 15వరకు పెంచాలని కోరారు. కార్యక్రమంలో పాపానాయక్, దయానంద్, ఎర్రనాయక్, కోటిరెడ్డి, ఖాజా మోహిద్దీన్, గోపి పాల్గొన్నారు.

ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని వినతి

పెద్దవూర : గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని గ్రామ పంచాయతీ జేఏసీ మండల అధ్యక్షుడు ఊరె ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్‌కు సమ్మె నోటీసు అందించి మాట్లాడారు. డిమాండ్లను పరిష్కరించకుంటే ఈ నెల 21 తర్వాత నిరవధిక సమ్మెలోకి వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, శంకర్, యాదమ్మ, పాపమ్మ, కేశవులు, అంజిరెడ్డి, హనుమంతు, ప్రభాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా బుసిరెడ్డి ఫౌండేషన్

తిరుమలగిరి(నాగార్జునసాగర్): అనారోగ్యంతో, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ప్రతి నిరుపేద కుటుంబానికి బుసిరెడ్డి ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన లింగాల గురువయ్య భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి రూ. 10వేలు, అదే విధంగా నిరుపేద కుటుంబానికి చెందిన ఆడెపు యల్లమ్మ కుమార్తె వివాహ ఖర్చుల కోసం రూ. 10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్ శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ అంజయ్య, నాయకులు మల్లయ్య, రవి, నాగరాజు, పిట్టల కృష్ణ, ప్రదీప్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బుర్రి రాంరెడ్డి, వినయ్‌రెడ్డి, ప్రసాద్, సుభాని, నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.